# పేదలకు సన్నబియ్యం

## తెలంగాణ అన్నపూర్ణ పథకాన్ని ప్రకటించిన కేసీఆర్

### మ్యానిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్

- దొడ్డు రేషన్ కోటాలో సన్న బియ్యం ఇవ్వనున్న ప్రభుత్వం
- మేనిఫెస్టోలో పొందుపర్చిన బీఆర్ఎస్
- ఉమ్మడి జిల్లాలో 10.06 లక్షల కార్డులు
- 32.15లక్షల మందికి ప్రయోజనం
- హర్షం వ్యక్తం చేస్తున్న సామాన్య ప్రజలు



నల్లగొండ ప్రతినిధి, అక్టోబర్18 (నమస్తే తెలంగాణ) : కాలానుగుణంగా జొన్న, రాగి, సజ్జల ఆహారానికి బదులు వరి అన్నం వాడకం అందుబాటులోకి వచ్చిన దగ్గరి నుంచి పేదలు దొడ్డు బియ్యమే తింటున్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా ప్రతి నెలా బియ్యం సబ్సిడీలో ఇస్తున్నప్పటికీ పెద్దలు వాటి జోలికి పోకపోతుండగా మధ్య తరగతి ప్రజలు వాటికి బదులు సన్నబియ్యం కొను క్కొని తింటున్నారు. పేదలు మాత్రం ఇప్పటికీ దొడ్డు బియ్యమే తిని పూట గడుపుతున్నారు. అవి తినలేని పరిస్థితి ఉన్నప్పటికీ తప్పని పరిస్థితి. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయడం, మిషన్ కాకతీయతో చెరువులను పటిష్టపర్చడం, అనేక చోట్ల చెక్‌డ్యామ్‌ల నిర్మాణం తదితర చర్యల ద్వారా రాష్ట్రంలో వరిసాగు విపరీతంగా పెరిగింది. ప్రతి ఏటా మూడు కోట్ల టన్నుల ధాన్యం పండిస్తూ సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టింది. ఈ నేప థ్యంలో రాష్ట్రంలో విస్తృతంగా సన్నబియ్యం అందుబాటులోకి వచ్చాయి. అయితే రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న దొడ్డు, సన్న రకం ధాన్యాలను ప్రభుత్వమే రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేస్తున్నప్పటికీ రేషన్ ద్వారా మాత్రం దొడ్డు బియ్యమే సరఫరా చేస్తున్నారు. కాలానుగుణంగా రాష్ట్రంలో నీటి వనరులు పెరుగడం, సన్న రకాల్లోనూ తక్కువ కాలం లోనే చేతికొచ్చే వంగడాలను శాస్త్రవేత్తలు తయారు చేస్తు న్నారు. దాంతో దొడ్డు బియ్యంతో పోలిస్తే సన్నబి య్యానికి మార్కెట్లో ధర ఎక్కువగా ఉంటుంది. అయినా సరే వెనకడుగు వేయకుండా సీఎం కేసీ ఆర్ వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బీపీఎల్ కుటుంబాలన్నింటికీ సన్న బియ్యం ఇస్తామని ప్రకటించారు. దాంతో ఇప్పటి దాక దొడ్డు బియ్యం తిన్న పేద వర్గాలు తాము కూడా ఇక నుంచి సన్న బియ్యం తింటామనే సంతోషంలో ఉన్నారు.

### ఉమ్మడి జిల్లాలో 32.15 లక్షల మందికి లబ్ధి..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆహార భద్రత కార్డులతోపాటు అంత్యోదయ, అన్న పూర్ణ కార్డులు కలిగిన పేద వర్గాలు 32,15,799 మంది ఉండగా వారికి 10,06,560 కార్డులు ఉన్నాయి. వీరందరికీ రేషన్ ద్వారా ప్రతి నెలా 19,294 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రభుత్వం అందజేస్తున్నది. అయితే ఇప్పటి వరకు వీరందరికి దొడ్డు బియ్యం సరఫరా చేస్తున్న ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాగానే ప్రతి రేషన్ కార్డుదా రునికి సన్న బియ్యం ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నది. ఇప్పటికే జిల్లాలో ఉన్న అంగన్‌వాడీలు, ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యా సంస్థలతోపాటు వసతి గృహాలు, గురుకుల, మోడల్, కస్తూర్బా విద్యాలయాల్లో ప్రభుత్వం సన్నబియ్యం సరఫరా చేస్తుంది. దాంతో విద్యార్థులు మంచి భోజన సౌకర్యాన్ని పొందగలుగుతున్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా సన్నబియం సరఫరా మొదలైతే రాష్ట్రంలోని ధనిక, పేద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ మంచి భోజనాన్ని ఆస్వాదించనున్నారు. మళ్లీ అధికారంలోకి రాగానే సన్న బియ్యం పంపిణీ చేస్తామని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టడంతో రేషన్‌కార్డు దారుల్లో సంతోషం వ్యక్తమ వుతుంది. సీఎం కేసీఆర్‌తోనే ఏదైనా సాధ్యమన్న రీతిలో ప్రశంసలు కురుస్తున్నాయి.

### ఇప్పటికే విద్యా సంస్థలకు సన్నబియ్యం..

ఇప్పటికే రాష్ట్రంలోని విద్యాసంస్థలకు ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్నది. గతంలో హాస్టళ్ల, మధ్యాహ్న భోజన పథకం, అంగన్ వాడీలకు దొడ్డుబియ్యం అందించేవారు. కానీ, సీఎం కేసీఆర్ గొప్ప నిర్ణ యంతో 2015 జనవరి ఒకటో తేదీ నుంచి ఆయా విద్యాసంస్థలకు సన్న బియ్యం అందిస్తున్నారు. జిల్లాలో 260 టన్నుల నాణ్యమైన సన్నబియ్యాన్ని హాస్టళ్ల, మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తున్నారు. సుమారు 63,619 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు.

### సన్నబియ్యం ఇస్తే సంతోషకరం



రేషన్ ద్వారా పేదలకు సన్నబియ్యం అందిస్తామని సీఎం కేసీఆర్ ఎన్ని కల మ్యానిఫెస్టోలో పెట్టడం సంతోషకరం. గత ప్రభు త్వాలు దొడ్డు బియ్యం ఇవ్వ డంతో వాటిని తినాలంటే ఇబ్బందిగా ఉండేది. వేలు పెట్టి బియ్యం కొన లేని మాలాంటి వాళ్లకు రేషన్ ద్వారా సన్నబియ్యం ఇస్తానన్న ముఖ్యమంత్రి వెంటే మేమంతా ఉంటాం.

–పగిళ్ల చంద్రయ్య, కొండభీమనపల్లి, దేవరకొండ

### మళ్లీ కేసీఆర్ సారే గెలువాలి



నిరుపేదల మైన మేము ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇంట్లోనే ఉంటున్నాం. ఇప్పుడు మాకు సన్నబియ్యం కూడా ఇస్తా మంటున్నారు. నూకలు తినే మాలాంటి వాళ్లకు సన్నబియ్యం ఇస్తానంటున్న కేసీఆర్ సారుకు రుణపడి ఉంటాం. మాలాంటి పేదల కోసం అనేక పథకాలు తీసుకొచ్చింది ఆయనే. వచ్చే ఎన్నికల్లోనూ మళ్లీ సారే గెలువాలి. ఆయనకే మా ఓటు. మోదీ పెంచుతున్న ధరలతో ఏమీ కొనలేకపోతున్నాం. కేసీఆర్ సారు మళ్లీ గెలిచాక గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తడంట. దాంతో మాకు గ్యాస్ కష్టాలు తొలిగినట్లే. మాలాంటి పేదల కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్య మంత్రి సార్‌కు ధన్యవాదాలు.

–జిడిమెట్ల పాపమ్మ, జి.తిరుమలగిరి, చివ్వెంల

### పేదల ఆకలి తీర్చే ప్రభుత్వం



వచ్చే ఎన్ని కల దృష్ట్యా బీఆర్ఎస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోను విడుదల చేసింది. అందులో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ సన్నబియ్యం అందజేస్తామని ప్రకటిం చడం హర్షణీయం. ఈ నిర్ణయం మాలాంటి పేదల ఆకలి తీర్చేదిగా ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనేందుకు ఇదే నిద ర్శనం. ఇక నుంచి మాకు దొడ్డు బియ్యం తినే ఇబ్బందులు తప్పనున్నాయి. ఎన్నికల తర్వాత ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించ నున్న సన్నబియ్యంతో మూడు పూటలా కడుపు నిండా భోజనం చేస్తాం. గొప్ప నిర్ణయం తీసు కున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే మా మద్దతు.

–రవి, వేములపల్లి

# రెచ్చగొట్టొద్దు.. సంయమనం కోల్పోవద్దు

- సోషల్ మీడియా కామెంట్లపైనా నిఘా..
- గ్రూప్ అడ్మిన్లదే బాధ్యత అంటున్న పోలీసులు
- ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసుల హెచ్చరిక





మిర్యాలగూడ, అక్టోబర్ 18 : చేతిలో ఫోన్ ఉంది కదా అని సామాజిక మాధ్యమాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారా? ఎవరో పెట్టిన పోస్టు మీకు నచ్చలేదన్న కార ణంతో కాస్త కఠినంగా కామెంట్లు చేస్తూ వ్యతిరేకిం చారా? అయితే పోలీసు కేసుల్లో ఇరుక్కున్నట్లే. ఇప్పటివ రకు సామాజిక మాధ్యమాల్లో మనోభావాలు దెబ్బతి నేలా పోస్టులు పెట్టిన వారిపై కేసులు పెడుతూ వచ్చిన పోలీసులు.. ఇప్పుడు పోస్టుల కింద కామెంట్లు పెడు తున్న వారిపైనా నిఘా ఉంచనున్నారు. ఐటీ చట్టంతో పాటు ఐపీసీ కింద కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకుల మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటున్న నేపథ్యంలో పోస్టిం గ్ల విషయంలో జాగ్రత్తలు అత్యవసరం.

### కామెంట్ల విషయంలో అప్రమత్తత అవసరం

పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యేవారు, పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసుకునేవారు, విద్యా ర్థులు, యువత ఇటువంటి వాటిలో ఇరుక్కుంటే ఇబ్బం దులు ఎదుర్కొవాల్సిందేనని పోలీసులు హెచ్చరిస్తున్నారు. రాజకీయ పరిణామాలు, ఎన్ని కల వ్యవహారంలో సంయమనం పాటించాలని స్పష్టం చేస్తున్నారు. సాధారణ సమయంలో సామా జిక మాధ్యమాల్లో అసభ్యకరంగా పోస్టులు పెడితే నమోదయ్యే కేసు లకు, ఎన్నికల సమయంలో నమోదయ్యే కేసులకు చాలా తేడా ఉంటుందని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో కఠినమైన సెక్షన్లు పొందుపరిచి కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

### గ్రూప్ అడ్మిన్లదే బాధ్యత



రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున సామాజిక మాధ్య మాల్లో ప్రజ లను రెచ్చగొ ట్టేలా రాజ కీయ ప్రసం గాలు పోస్టు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. వివిధ సామాజిక మాధ్య మాల్లో నమోదవుతున్న పోస్టులను సైబర్ టీం అణువణువునా పర్యవేక్షిస్తూనే ఉంటుంది. సామాజిక మాధ్యమాలపై నిరంతరం సైబర్ పెట్రోలింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అందరు సామాజిక మాధ్యమాల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిందే. అదేవి ధంగా ఏ గ్రూపులో అయితే అభ్యంతకర పోస్టులు, కామెంట్లు పెడతారో అందుకు ఆ గ్రూప్ అడ్మిన్ పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.

– వెంకటగిరి, డీఎస్పీ, మిర్యాలగూడ